ప్రభాత సమాచారం
https: epaper.prabhathasamacharam.com
ఆదిలాబాద్ Digital Edition
మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్
■ సోమవారం । 20 ఏప్రిల్ 2026 । ■ 09 పేజీలు

# నెత్తుటి జ్ఞాపకం..
# మానని గాయం



5లో

అమాయక గిరిజనుల నెత్తురు చిందిన ఇంద్రవెల్లి ఘటనకు నేటితో 45 ఏండ్లు పూర్తయ్యింది 1981, ఏప్రిల్ 20న నాటి ప్రభుత్వం జరిపిన దమనకాండ ఆదివాసుల గుండెల్లో ఇప్పటికీ నిలిచిపోయింది. తమ హక్కుల కోసం ఉద్యమించిన అడవి బిడ్డలపై అప్పటి సర్కారు తుపాకీ గురిపెట్టి తూటాల వర్షం కురిపించింది. విచక్షణా రహితంగా జరిపిన కాల్పుల్లో అనేక మంది గిరిపుత్రులు నేలకొరిగారు. ఆ రక్తపు మరకలు ఇప్పటికీ చెరిగిపోవడం లేదు. సమైక్య పాలకుల తీరుతో నాటి అమరులకు కనీసం నివాళులర్పించలేకపోయిన జనం, స్వరాష్ట్రంలో స్వేచ్ఛగా శ్రద్ధాంజలి ఘటిస్తున్నది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత సీఎం రేవంత్ రెడ్డి ఇంద్రవెల్లి అమరుల సంస్మరణ దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని నిర్ణయించారు. ఈ మేరకు ప్రభుత్వ యంత్రాంగం నేటి వేడుకలకు సర్వం సిద్ధం చేసింది. నేడు ఉమ్మడి జిల్లా ఆదివాసీలు తమ అమరవీరులకు నివాళులు అర్పించనున్నారు.

## వెంటాడుతున్న జ్ఞాపకాలు



- ■ 44 ఏళ్ల తర్వాత తొలిసారిగా అధికారికంగా నిర్వహణ..
- ■ ప్రభుత్వ ఆధ్వర్యంలో ఏర్పాట్లు
- ■ హాజరు కానున్న ప్రముఖులు
- ■ స్మృతివనంలో అమరుల స్తూపం
- ■ అమాయక గిరిజనుల నెత్తురు చిందడానికి కారణమేంటి?
- ■ నేటికీ చెరగని స్మృతులు
- ■ ఇంద్రవెల్లి ఘటనకు 45 ఏళ్లు

1981 ఏప్రిల్ 20న ఇంద్రవెల్లిలో జరిగిన పోలీసుల కాల్పుల్లో తీవ్రంగా గాయపడ్డ ఆదివాసీ మహిళ వెట్టి ఇస్త్రుబాయిని హైదరాబాద్ ఉస్మానియా ఆస్పత్రిలో సంకెళ్లతో బంధించి చికిత్స చేస్తున్న దృశ్యం. (44 ఏళ్ల క్రితం నాటి చిత్రం)



9

## మహిళా రిజర్వేషన్ల అమలులో..
# బీజేపీ డ్రామాలు ఆపాలి

- ■ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ■ మహిళా రిజర్వేషన్ బిల్లుకు కాంగ్రెస్ సంపూర్ణ మద్దతు
- ■ చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ ■ రాజకీయ లబ్ధి కోసమే అసత్య ప్రచారాలు
- ■ దేశ సమాఖ్య స్వరూపాన్ని దెబ్బతీసే కుట్ర ■ కాంగ్రెస్‌పై బురదజల్లడం మానుకోవాలి..

మహిళలపై చిత్త శుద్ధి ఉంటే వెంటనే కేవలం మహిళా రిజర్వేషన్ బిల్లును మాత్రమే ప్రవేశపెడితే కాంగ్రెస్ పార్టీ కట్టుబడి మద్దతి ఇస్తుందన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లుకు కాంగ్రెస్ పార్టీ ఎప్పటికి వ్యతిరేకం కాదని డీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ స్పష్టం చేశారు. ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పార్టీ నాయకులతో కలిసి మాట్లాడారు.

## బోథ్‌లో
# కాంగ్రెస్‌కు షాక్

- ■ కవిత చెంతకు మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపూరావు
- ■ పార్టీ మారుతున్న గిరిజన నేత
- ■ కాంగ్రెస్ తీరుపై నిప్పులు చెరిగిన బాపూరావు
- ■ కవిత సారథ్యంలో 'తెలంగాణ జాగృతి'తో కొత్త ప్రయాణం
- ■ ఇచ్చోడ వేదికగా భారీ సభ..
- ■ జిల్లా రాజకీయాల్లో అనూహ్య మలుపులు
- ■ రాథోడ్ బాటలో భూమారెడ్డి





# గోదావరి తీరంలో 'మృత్యు వల'

- ■ పంది గోలీల పేలుడుతో మూగజీవాల విలవిల
- ■ బాదంపల్లి గోదావరి రేవులో విషాదకర ఘటన
- ■ మేతకు వెళ్లిన గేదెల నోట్లో పేలిన 'పంది గోలీలు'
- ■ అటవీ ప్రాంతంలో దుండగుల అమానుష చర్యకు మూడు గేదెలకు తీవ్ర గాయాలు
- ■ నుజ్జునుజ్జైన గేదెల ముఖభాగాలు..
- ■ వన్యప్రాణుల వేట కోసం పెట్టిన ప్రమాదకర ఉచ్చులపై భగ్గుమంటున్న గ్రామస్తులు
- ■ నిందితులను శిక్షించాలని డిమాండ్..
- ■ రంగంలోకి దిగిన పోలీసులు

9

ప్రశాంతంగా మేత మేస్తున్న మూగజీవాల ఆక్రందన.. ఒక్కసారిగా వినిపించిన భీకర పేలుడు శబ్దం.. నెత్తురోడిన ముఖాలు.. అడవిలో వన్యప్రాణులను వేటాడేందుకు దుండగులు పన్నిన 'మృత్యు వల' మూడు గేదెల పాలిట శాపమైంది. కడుపు నింపుకోవడానికి వెళ్లిన ఆ మూగజీవాలు, మనుషుల స్వార్థాని కి, క్రూరత్వానికి బలైపోయిన తీరు చూస్తుంటే ఎవరికైనా గుండె తరుక్కుపోవాల్సిందే. గోదావరి తీరాన చోటుచేసుకున్న ఈ అమానుష ఘటన, మనుషుల వేట దాహం మూగజీవాల ప్రాణాలను ఎంతలా బలితీసుకుంటుందో కళ్లకు కట్టిస్తోంది.




## కేసుల రాజకీయం మానుకొని..
## పెండింగ్ పనులు పూర్తి చేయండి

- ■ మంత్రి వివేక్‌కు బాల్క సుమన్ హెచ్చరిక
- ■ ఎన్నికల హామీలు ఏమయ్యాయి?
- ■ అక్రమ కేసులతో నియంతృత్వ పాలన..

## ఆరేళ్ల చిన్నారిని..
## అడవిలో చితకబాదిన వైనం

- ■ మంచిర్యాల జిల్లా మందమర్రిలో అమానుష ఘటన
- ■ పశువుల కాపరి వీడియో తీస్తున్నట్లు గమనించి, చిన్నారిని బైక్‌పై ఎక్కించుకుని పరారైన తండ్రి సతీష్





## పెండింగ్ పనులు పూర్తి చేయండి

# లేదంటే మహాధర్నా చేస్తాం

- మంత్రి వివేక్‌కు బాల్క సుమన్ హెచ్చరిక
- ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు ఏమయ్యాయి?
- 40 వేల ఉద్యోగాల మాటెత్తని సర్కారు
- చెన్నూరులో ఇసుక మాఫియా, లంచగొండితనంపై ధ్వజమెత్తిన మాజీ ఎమ్మెల్యే..
- అక్రమ కేసులతో నియంతృత్వ పాలన
- అభివృద్ధిపై దృష్టి పెట్టాలంటూ ఘాటు విమర్శలు

**చెన్నూర్, ఏప్రిల్ 19 (ప్రభాత సమాచారం)**

అక్రమ కేసులు బనాయించి ఆనందం పొందడం కంటే అభివృద్ధి చేసి ప్రజల ముందు ఇచ్చిన వాగ్దానాన్ని నిరూపించుకోవాలని మాజీ ఎమ్మెల్యే మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు బాల్క సుమన్ మంత్రి వివేక్ వెంకట స్వామికి హెచ్చరించారు. మంచిర్యాల జిల్లా చెన్నూరు పట్టణంలోని కొత్తగూడెం కాలనీలో మాజీ కౌన్సిలర్ తుమ్మ రమేష్‌తో పాటు 100 మంది యువకులు కాంగ్రెస్ పార్టీ నుండి ఈ సందర్భంగా టిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, టీఆర్ఎస్ అధికారంలో ఉన్న సందర్భంలో పెండింగ్‌లో ఉన్న బస్సు డిపో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ సమ్మక్క సారక్క భవనం.. 100 పడకల ఆసుపత్రి, మినీ స్టేడియం పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని ఆయన అన్నారు. లేని పక్షంలో మున్సిపాలిటీ కార్యాలయం ముందు టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మహాధర్న నిర్వహిస్తామని ఆయన తెలిపారు. మంత్రి వివేక్ వెంకటస్వామి ఎన్నికల ముందు చెన్నూరులో ఫ్యాక్టరీ నిర్మించి నిరుద్యోగులకు 40 వేల ఉద్యోగాలు కల్పిస్తానని వాగ్దానం చేశాడని అది ఇప్పటికీ అమలు కాలేద ని వారి కుటుంబంలో మాత్రం ముగ్గురికి ఉద్యోగాలు సంపాదించుకున్నాడని ఆయన అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పాలనలో ప్రజలు నానా ఇబ్బంది లకు గురవుతున్నారని ముఖ్యంగా చెన్నూర్ నియోజకవర్గం లో ప్రజలు అనేక సమస్యలతో బాధపడుతుంటే పట్టించు కునే నాథుడే కరువయ్యాడని ఆయన అన్నారు. నియోజకవర్గంలో అక్రమ ఇసుక దందా మూడు పువ్వులు ఆరుకాయలు గా కొనసాగుతుందని మంత్రికి మాత్రం అక్రమ ఇసుక దందా కనబడడం లేదని ఆయన ఎద్దేవా చేశారు. ప్రభుత్వ కార్యాలయాలలో లంచాలు లేనిదే ఎటువంటి పనులు జరగడం లేదని ముఖ్యంగా మంత్రి నియోజక వర్గంలో అధికారుల ఇష్ట రాజ్యం రాజ్యం కొనసాగుతుందని ఆయన అన్నారు. ఈ మధ్య జరిగిన మున్సిపల్ ఎన్నికలలో కేతనపల్లి ప్రజలు మంత్రికి తగిన బుద్ధి చెప్పారని రాబోయే ఎన్నికలలో మంత్రికి గుణపాఠం తప్పదని ఆయన అన్నారు. ఇప్పటికైనా మంత్రి అక్రమ కేసులు బనాయించి టీఆర్ఎస్ పార్టీ నాయకులపై నియంత పాలన కొనసాగించడం కంటే అభివృద్ధి చేసి ప్రజల మన్ననలు పొందాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆరేళ్ల చిన్నారిని అడవిలో చితకబాదిన వైనం



- కన్నతండ్రే కసాయి
- వీడియో తీస్తుండగా పరారీ
- మందమర్రిలో వెలుగుచూసిన అమానుష ఘటన
- నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లి చిన్నారిని కొడుతుండగా వీడియో తీసిన పశువుల కాపరి..
- వీడియో తీస్తున్నట్లు గమనించి, చిన్నారిని బైక్‌పై ఎక్కించుకుని పరారైన తండ్రి సతీష్
- నిందితుడిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్..



**మందమర్రి, ఏప్రిల్ 19 (ప్రభాత సమాచారం)**

కాపాడాల్సిన తండ్రే కసాయిగా మారాడు.. 'మాట వినడం లేదన్న' చిన్న కారణానికి ఆరేళ్ల పసిపాపను అటవీ ప్రాంతానికి తీసుకెళ్లి విచక్షణారహితంగా చితకబాదిన తీరు ఎంతో హృదయవిదారకం. ఆ పసిబిడ్డ భయంతో కేకలు వేస్తుంటే, ఆ తండ్రి మనసు ఎలా రాయిలా మారింది? కన్నతల్లిని తల పించాల్సిన తండ్రి, ఆ చిన్నారి పాలిట యముడిగా మారిన ఈ ఘటన ఇప్పుడు అందరినీ కలచివేస్తోంది.

మంచిర్యాల జిల్లాలో అమానుష ఘటన వెలుగులోకి వచ్చింది. తన కూతురు మాట వినడం లేదని ఓ తండ్రి ఆ చిన్నారిని నిర్మానుష్య ప్రదేశానికి తీసుకెళ్లి చితకబాదాడు. మంచిర్యాల జిల్లాలోని మందమర్రిలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఆరేళ్ల వయస్సున్న కూతురు తన మాట వినడం లేదని తండ్రి సతీష్ ఆమెను అటవీ ప్రాంతానికి తీసుకెళ్లి చితకబాదుతుండగా.. అక్కడే ఉన్న ఓ పశుశుల కాపరికి ఆ చిన్నారి కేకలు వినిపించారు. దీంతో ఆ కాపరి ఈ దృశ్యాన్ని వీడియో తీశాడు. పశువుల కాపరిని చూసిన తండ్రి సతీశ్ చిన్నారిని తీసుకొని బైక్‌పై పరారయ్యాడు. చిన్నారిని విచక్షణా రహితంగా కొట్టిన సతీష్ పై పోలీసులు చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. చిన్నారి పట్ల తండ్రి సతీశ్ అలా కర్కశంగా వ్యవహరించడానికి గల కారణమేంటనేది క్లారిటీ రావాల్సి ఉంది. మొత్తానికి ఈ ఘటన అందరినీ కలిచివేసింది.



## దళారుల వలలో చిక్కొద్దు

### కొనుగోలు కేంద్రాలకే ధాన్యం తరలించండి

**దండేపల్లి, ఏప్రిల్ 19 (ప్రభాత సమాచారం):**

రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని దండేపల్లి మండల సర్పంచ్ చొప్పదండి అనూష రాజేష్ సూచించారు. మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలం మెదరిపేట గ్రామ పంచాయతీ పరిధిలో ఆదివారం ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె, ఉప సర్పంచ్ మంతెన రాజేందర్ రావుతో కలిసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. రైతుల శ్రమకు తగిన ఫలితం దక్కాలనే ఉద్దేశంతోనే ప్రభుత్వం గ్రామస్థాయిలోనే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తోందని తెలిపారు. "దళారులు చెప్పే మాయమాటలు విని తక్కువ ధరకు ధాన్యం విక్రయించి నష్టపోకండి. నాణ్యమైన ధాన్యాన్ని నేరుగా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు తరలించి మద్దతు ధరను పొందండి" అని ఆమె కోరారు. ధాన్యం విక్రయాల్లో రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, రైతులకు ఏ సమస్య ఎదురైనా వెంటనే పరిష్కరించేందుకు తాము కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఐకేపీ సిబ్బంది, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బంగారం దుకాణం షట్టర్ పగులగొట్టి నగదు, ఆభరణాల దోపిడీ



- తానూర్‌లో భారీ చోరీ
- నిర్మల్ జిల్లా తానూర్ బస్టాండ్ సమీపంలో అర్ధరాత్రి దుండగుల ఘాతుకం
- సాయి ప్రసాద్‌కు చెందిన జ్యువెలరీ షాపులో చోరీ
- నగదు, బంగారం అపహరణ
- ఘటనాస్థలిని పరిశీలించిన పోలీసులు
- క్లూస్ టీమ్‌తో దర్యాప్తు ముమ్మరం

**తానూర్, ఏప్రిల్ 19 (ప్రభాత సమాచారం):**

నిర్మల్ జిల్లా తానూర్ పట్టణంలో గుర్తుతెలియని వ్యక్తులు భారీ చోరీకి పాల్పడ్డారు. పట్టణంలోని రద్దీగా ఉండే బస్టాండ్ ప్రాంతంలో ఉన్న ఓ బంగారం దుకాణాన్ని టార్గెట్ చేసిన దుండగులు, షట్టర్ పగులగొట్టి లోపలికి ప్రవేశించి నగదుతో పాటు బంగారు ఆభరణాలను దోచుకెళ్లారు. శనివారం అర్ధరాత్రి జరిగిన ఈ ఘటన ఆదివారం ఉదయం వెలుగులోకి రావడంతో స్థానికంగా కలకలం రేగింది. ఘటన వివరాలు ఇలా ఉన్నాయి.. తానూర్‌కు చెందిన వంగోళ్ళ సాయి ప్రసాద్ బస్టాండ్ సమీపంలో బంగారం దుకాణాన్ని నిర్వహిస్తున్నారు. శనివారం రాత్రి యథావిధిగా దుకాణాన్ని మూసివేసి ఇంటికి వెళ్లారు. అదే అదనుగా భావించిన దుండగులు, అర్ధరాత్రి వేళ దుకాణం వద్దకు చేరుకుని, షట్టర్ తాళాలను పగులగొట్టి లోపలికి చొరబడ్డారు. దుకాణంలోని లాకర్లను తెరిచి అందులో ఉన్న నగదు, బంగారు ఆభరణాలను అపహరించుకుపోయారు. ఆదివారం ఉదయం దుకాణం తెరిచేందుకు వచ్చిన యజమాని, షట్టర్ పగులగొట్టి ఉండటాన్ని గమనించి షాక్‌కు గురయ్యారు. లోపలికి వెళ్లి చూడగా వస్తువులు చిందరవందరగా పడి ఉండటం, ఆభరణాలు, నగదు కనిపించకపోవడంతో వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనాస్థలికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. చోరీ జరిగిన తీరును బట్టి, ఇది వృత్తిపరమైన దొంగల పనే అయి ఉంటుందని పోలీసులు అనుమానిస్తున్నారు. డాగ్ స్క్వాడ్ మరియు క్లూస్ టీమ్‌ను రప్పించి వేలిముద్రలు, ఇతర ఆధారాలను సేకరించే ప్రయత్నం చేస్తున్నారు. చుట్టుపక్కల ఉన్న సీసీ కెమెరాల ఫుటేజీని పరిశీలిస్తున్నారు. దుకాణంలో ఎంత మొత్తంలో నగదు, ఎంత బంగారం చోరీకి గురైందనే అంశంపై బాధితుడి నుంచి పూర్తి వివరాలు సేకరిస్తున్నామని, నిందితులను పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామని పోలీసులు తెలిపారు. రద్దీ ప్రాంతంలో ఈ తరహా చోరీ జరగడం స్థానిక వ్యాపారుల్లో ఆందోళన కలిగిస్తోంది.

## నేడు కలెక్టరేట్‌లో బసవ జయంతి

**నిర్మల్, ఏప్రిల్ 19 (ప్రభాత సమాచారం)**

విశ్వగురు మహాత్మా బసవేశ్వర జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నట్లు జిల్లా బి సంక్షేమ శాఖ అధికారి శ్రీనివాస్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమీకృత భవనం ఉదయం 10 గంటలకు మహాత్మా బసవేశ్వర్ జయంతిని బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, అడిషనల్ కలెక్టర్లు కిషోర్ కుమార్ వెంకటేశ్వర్లు, జిల్లా అధికారులు, వీరశైవ లింగాయత్ బంధువులు, జంగమయ్యలు, కుల సంఘాల నేతలు హాజరు కారున్నారు, కావున వీరశైవ లింగాయత్ బంధు సోదరులందరూ కూడా అధికారికంగా నిర్వహించే వేడుకలు పాల్గొనాలని కోరారు.

# కవిత చెంతకు మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపూరావు



- బోథ్ నియోజకవర్గంలో కాంగ్రెస్‌కు షాక్
- పార్టీ మారుతున్న గిరిజన నేత..
- కాంగ్రెస్ తీరుపై నిప్పులు చెరిగిన బాపూరావు
- కవిత సారథ్యంలో 'తెలంగాణ జాగృతి'తో కొత్త ప్రయాణం
- ఇచ్చోడ వేదికగా భారీ సభకు కసరత్తు...
- జిల్లా రాజకీయాల్లో అనూహ్య మలుపులు
- కవిత బాటలో మాజీ చైర్మన్ లోక భూమారెడ్డి

**(ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి)**

ఆదిలాబాద్ జిల్లా రాజకీయాల్లో ఊహించని పరిణామాలు చోటుచేసుకున్నాయి. గత కొంతకాలంగా కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్న బోథ్ మాజీ ఎమ్మెల్యే, సీనియర్ గిరిజన నాయకుడు రాథోడ్ బాపూరావు సంచలన నిర్ణయం తీసుకున్నారు. పార్టీలోని నియంతృత్వ పోకడలు, గిరిజన నేతలకు దక్కని ప్రాధాన్యతను నిరసిస్తూ ఆయన కాంగ్రెస్‌కు రాజీనామా చేశారు. ఈ మేరకు ఆదివారం ఆయన కల్వకుంట్ల కవిత సమక్షంలో కొత్త రాజకీయ శక్తులతో జతకట్టేందుకు సిద్ధమయ్యారు. తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత నాయకత్వంలోని కొత్త రాజకీయ వేదికకు మద్దతు తెలుపుతున్నట్లు బాపూరావు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత గిరిజన నేతలకు తగిన గౌరవం దక్కడం లేదు. పార్టీలో నిర్ణయాధికారం కొద్దిమంది చేతుల్లోనే ఉండి, నియంతృత్వ ధోరణితో వ్యవహరిస్తున్నారు. గిరి జన నాయకులను కేవలం ఎన్నికల వరకు మాత్రమే వాడు కుని, ఆ తర్వాత పక్కన పెట్టేయడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో తనకు టికెట్ దక్కేలా కృషి చేసిన కవిత, తనకు రాజకీయంగా మద్దతుగా నిలిచారని గుర్తు చేశారు.

**ఇచ్చోడ వేదికగా శక్తి ప్రదర్శన...**

రాబోయే రోజుల్లో 'తెలంగాణ జాగృతి'ని గ్రామస్థాయి వరకు తీసుకెళ్లేందుకు కట్టుబడి ఉన్నానని బాపూరావు స్పష్టం చేశారు. వచ్చే నెలలో ఇచ్చోడ కేంద్రంగా కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో భారీ బహిరంగ సభను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సభ ద్వారా జిల్లావ్యాప్తంగా పార్టీని బలోపేతం చేసే దిశగా కార్యచరణ సిద్ధం చేస్తున్నామని వివరించారు. బాపూరావు బాటలోనే పలువురు మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, క్షేత్రస్థాయి కాంగ్రెస్, బీఆర్ఎస్ కార్యకర్తలు కవిత సమక్షంలో 'తెలంగాణ జాగృతి' కండువా కప్పుకున్నారు.

**కవిత వైపు లోక భూమారెడ్డి...**

బోథ్ రాజకీయాల్లో ఇప్పుడు మరో పేరు హాట్ టాపిక్‌గా మారింది. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, రాష్ట్ర మాజీ డైరీ కార్పొరేషన్ చైర్మన్ లోక భూమారెడ్డి కూడా పార్టీ మారేందుకు రంగం సిద్ధం చేసుకున్నట్లు సమాచారం. గత కొంతకాలంగా ఆయన కాంగ్రెస్ కార్యక్రమాలకు దూరంగా ఉంటూ వస్తున్నారు. ఇప్పటికే ఆయన కల్వకుంట్ల కవితతో వరుసగా సమాలోచనలు జరపడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. మరో నాలుగు, ఐదు రోజుల్లో ఆయన కూడా కొత్త పార్టీలో చేరడం ఖాయమని సన్నిహిత వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ పరిణామాలు జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి కోలుకోలేని దెబ్బ అని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఉమ్మడి జిల్లాలో ఎంత మంది నాయకులు కవిత వెంట నడుస్తారో వేచిచూడాలి.



### ఓపెన్ 10వ, ఇంటర్ పరీక్షలకు
## కాగజ్‌నగర్‌లో ఏర్పాట్లు పూర్తి

**కాగజ్‌నగర్, ఏప్రిల్ 19 (ప్రభాత సమాచారం)**

కొమరంభీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ మండలంలో ఓపెన్ 10వ తరగతి, ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. మండలంలో 3 కేంద్రాల్లో మొత్తం 549 మంది విద్యార్థులు హాజరుకానున్నారు. ఏప్రిల్ 20 నుంచి 27 వరకు పరీక్షలు ఉదయం 9 నుంచి 12, మధ్యాహ్నం 2.30 నుంచి 5.30 వరకు జరుగుతాయి. అన్ని కేంద్రాల్లో సిబ్బంది నియామకం, సౌకర్యాలు సిద్ధంగా ఉన్నాయని అధికారులు తెలిపారు.

## ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ ఆత్మీయ సమ్మేళనం

**మంచిర్యాల, ఏప్రిల్ 19 (ప్రభాత సమాచారం)**

స్థానిక మంచిర్యాల జిల్లా నస్పూర్ మండలం శ్రీరాంపూర్ ప్రగతి స్టేడియంలో 19.4.2026 ఆదివారం రోజున 1630/1982 ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 34వ ఆత్మీయ సమ్మేళనం జరిగింది. జనరల్ సెక్రటరీ గంగారపు లింగమూర్తి గారి ఆదేశానుసారంగా, 34 వసంతాల మధురస్మృతుల జ్ఞాపకార్థం క్రీడాకారులు, కళాకారులు, అధికారుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. సోషల్ మీడియా ఆర్గనైజేషన్ సెక్రటరీ కాంపెల్లి రాజేష్ కుమార్ ఈ కార్యక్రమంలో పాల్గొని, అధికారులను, క్రీడాకారులను కలిసి, అలాయ్ బాలయ్ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## మాట ఇచ్చినట్టే నిలబెట్టుకున్న డిప్యూటీ సీఎం

- కుమ్మరితాండాలో ఉపాధి యంత్రాల పంపిణీ
- 'పీపుల్స్ మార్చ్' పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు లబ్ధిదారులకు రూ. 8.53 లక్షలపరికరాలు అందజేత
- గ్రామానికి రూ. 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్, 20 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసిన ప్రభుత్వం
- అభివృద్ధిని విమర్శించే ప్రతిపక్షాల తీరును తప్పుబట్టిన ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



**ఉట్నూర్, ఏప్రిల్ 19 (ప్రభాత సమాచారం)**

పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో సీఎల్పీ నేత నేటి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కుమ్మరితాండా వాసులతో మాట్లాడారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డాక వారి జీవనోపాధి కొరకై ఉపయోగపడే పరికరాలు అందిస్తామని మాట ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం.. ఆయన ఆదేశాల మేరకు 6 లక్షల 53 వేల రూపాయలతో మెషినరీ, మట్టితో కుండలు చేయు పరికరాల కోసం 2 లక్షల రూపాయల కొనుగోలు చేసిన మిషన్ లను గ్రామస్తులకు ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ఆదివారం అందించారు. ఈ సందర్భంగా కుమ్మరితండా గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ మాట్లాడుతూ.. కుమ్మరి తాండాలో రూ. 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ తీసుకొచ్చామనీ, మీ ఉరికి 20 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామన్నారు. ప్రభుత్వం పైన విష ప్రచారం చేసే బీఆర్ఎస్ నాయకులను 10 ఎండ్లలో ఏమి ఇచ్చారో ప్రజలు ప్రశ్నించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ అధికారులు, గ్రామస్తులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ పరిరక్షణ కోసమే సమ్మె : టీఎంయు రాష్ట్ర అధ్యక్షుడు

**నిర్మల్, ఏప్రిల్ 19 (ప్రభాత సమాచారం)**

ప్రజా రవాణా రంగంలో కీలకంగా ఉన్న ఆర్టీసీని నిర్విజయం చేసినందుకు ప్రభుత్వం కుట్ర పన్నడంతోనే పరిరక్షణ కోసం సమ్మె చేస్తున్నట్టు టీఎంయు రాష్ట్ర అధ్యక్షులు ఎర్ర రామచంద్ర రెడ్డి అన్నారు. గతంలో కెసిఆర్ ఇప్పుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆర్టీసీ సంస్థ పరిరక్షణకు అబద్దాలతో మోసం చేస్తున్నారని ధ్వజమెత్తారు. తెలంగాణ రాష్ట్రంలో ఆర్టీసీ నష్టానికి ప్రభుత్వ విధానాలే కారణమని ఆరోపించారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఆర్టీసీ పరిరక్షణపై స్పష్టమైన హామీ ఇచ్చిన రేవంత్ రెడ్డి సర్కార్ రెండున్నర సంవత్సరంలో కష్టాలు, నష్టాలు తప్ప ఆర్టీసీ పరిరక్షణకు ఏమాత్రం కృషి చేయలేదని ఆరోపించారు. ఆర్టీసీ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఎన్నోసార్లు ప్రభుత్వానికి తమ డిమాండ్లను విన్నవించిన పరిష్కరించకపోవడం వల్లనే ఈనెల 22 నుంచి సమ్మె చేస్తున్నామని తెలిపారు. ఈ సమ్మెకు ప్రజలు సంపూర్ణ మద్దతు తెలిపాలని ప్రభుత్వం దిగివచ్చే వరకు తమ పోరాటం ఆగదని పేర్కొన్నారు.



## నేటి నుంచి జిల్లాలో అట్టహాసంగా సంక్షేమ వారోత్సవాల ప్రారంభం



**ఆదిలాబాద్, ఏప్రిల్ 19 (ప్రభాత సమాచారం):**

ఆదిలాబాద్ జిల్లాలో సంక్షేమ వారోత్సవాలను అత్యంత ప్రతిష్ఠాత్మకంగా, పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. ఆదివారం సాయంత్రం జిల్లా స్థాయి అధికారులతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో ఆయన వారోత్సవాల కార్యాచరణపై దిశానిర్దేశం చేశారు. ఏప్రిల్ 20వ తేదీ నుండి ఏప్రిల్ 26వ తేదీ వరకు వారం రోజుల పాటు జిల్లావ్యాప్తంగా సంక్షేమ వారోత్సవాలను నిర్వహించనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. ఈ కార్యక్రమాలను కేవలం మొక్కుబడిగా కాకుండా, ప్రజల్లోకి తీసుకెళ్లేలా ప్రణాళికాబద్ధంగా నిర్వహించాలని ఆయన సూచించారు. ప్రతిరోజూ ప్రత్యేక కార్యక్రమాలను ఏర్పాటు చేసి, వాటి నిర్వహణకు సంబంధించి ఎప్పటికప్పుడు నివేదికలను సమర్పించాలని సంబంధిత శాఖల అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలోని విద్యా, సంక్షేమ సంస్థలపై ఈ వారోత్సవాల ప్రభావం ఉండేలా చూడాలని కలెక్టర్ పేర్కొన్నారు. ముఖ్యంగా జిల్లాలోని 18 కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలు, 6 మోడల్ స్కూళ్లు, 14 బీసీ హాస్టళ్లు, 8 మైనారిటీ సంక్షేమ సంస్థల్లో ఈ వారోత్సవాలను అత్యంత పకడ్బందీగా అమలు చేయాలని అధికారులకు సూచించారు. విద్యార్థులు, లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలు, సంక్షేమ కార్యక్రమాలపై అవగాహన కల్పించేలా ఆయా సంస్థల్లో ప్రత్యేక కార్యక్రమాలు ఉండాలని చెప్పారు. ఈ టెలికాన్ఫరెన్స్‌లో ఏసీఎల్బీ రాజేశ్వర్‌తో పాటు పలువురు జిల్లా, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు. వారోత్సవాలు విజయవంతం అయ్యేలా క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని అధికారులను కలెక్టర్ కోరారు.



## విద్యుత్ తీగ తెగిపడి గేదెల మృతి

### నిర్మల్ రూరల్ మండలం వెంగ్వాపేట్‌లో విషాదం
### రూ. 80 వేల వరకు ఆర్థిక నష్టం

**నిర్మల్, ఏప్రిల్ 19 (ప్రభాత సమాచారం):**

నిర్మల్ రూరల్ మండలం వెంగ్వాపేట్ గ్రామంలో విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం ఒక రైతుకు తీరని వేదనను మిగిల్చింది. తెగిపడి ఉన్న విద్యుత్ తీగను గమనించని మూగజీవాలు, దానిని తాకడంతో విద్యుదాఘాతానికి గురై మృతి చెందాయి. ఈ ఘటన రైతు కుటుంబంలో తీవ్ర విషాదాన్ని నింపింది. గ్రామానికి చెందిన ఆడేపు గణపతి అనే రైతు, ఆదివారం ఉదయం తన గేదెలను మేత కోసం సమీపంలోని పొలాల్లోకి తీసుకెళ్లారు. ఎప్పటిలాగే తన పశువులను మేతకు వదిలి, పక్కనే ఉన్న గడ్డిని కోసుకుంటుండగా, ఈ ప్రమాదం జరిగింది. పశువుల మేత కోసం వెళ్తున్న క్రమంలో, అప్పటికే తెగిపడి ఉన్న విద్యుత్ తీగలను గేదెలు అనుకోకుండా తాకాయి. విద్యుత్ ప్రసరిస్తుండటంతో, క్షణాల్లోనే రెండు గేదెలు విలవిలలాడుతూ అక్కడికక్కడే ప్రాణాలు విడిచాయి. కళ్లముందే తమ పశువులు మృత్యువాత పడటాన్ని చూసిన రైతు గణపతి బోరున విలపించారు. "ఏ ఆధారం లేని మాకు ఈ గేదెలే జీవనాధారం. కష్టపడి పెంచుకుంటున్న మూగజీవాలు ఇలా అకాల మరణం చెందడం తట్టుకోలేకపోతున్నా" అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటన వల్ల తనకు సుమారు రూ. 80 వేల వరకు ఆర్థిక నష్టం వాటిల్లిందని, వ్యవసాయంపై ఆధారపడి బతుకుతున్న తనకు ఇది కోలుకోలేని దెబ్బ అని ఆయన వాపోయారు. విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం వల్లే తీగలు తెగిపడి ఉన్నాయని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. ప్రమాదానికి కారణమైన తీగలను సకాలంలో తొలగించకపోవడం వల్లే ఈ అపశ్రుతి జరిగిందని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జరిగిన నష్టాన్ని పరిగణనలోకి తీసుకుని, ప్రభుత్వం స్పందించి తనకు ఆర్థిక సాయం అందించాలని, తనను ఆదుకోవాలని రైతు గణపతి కోరారు. సంబంధిత అధికారులు విచారణ చేపట్టి, బాధితుడికి నష్టపరిహారం అందజేయాలని స్థానికులు కోరుతున్నారు.

# కాంగ్రెస్ తీరుపై మహిళ మోర్చా ఆందోళన

## సీఎం చిత్రపటం దగ్ధం చేసేందుకు యత్నం

**ఆదిలాబాద్, ఏప్రిల్ 19 (ప్రభాత సమాచారం)**

మహిళలకు చట్ట సభల్లో 33 శాతం రిజర్వేషన్ అమలుపై కేంద్ర ప్రభుత్వం నారీ శక్తి వందన్ పేరుతో మహిళ బిల్లు ప్రవేశపెట్టగా కాంగ్రెస్ తో పాటు దాని ఇండియా కూటమి వ్యతిరేకించడాన్ని నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీపై దేశ వ్యాప్తంగా నిరసనలు వ్యక్తం అవుతున్నాయి. ఇందులో భాగంగా ఆదివారం బీజేపీ మహిళ మోర్చ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఎమ్మెల్యే కార్యాలయం నుంచి కలెక్టర్ చౌరస్తా వరకు ర్యాలీగా వచ్చిన మహిళలు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ, చిత్రపటాలకు దగ్ధం చేసేందుకు యత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో ఇరువరి మధ్య కాసేపు తోపులాట జరగడంతో స్వల్ప ఉద్రిక్తత చోటు చేసుకుంది. ఈ సందర్భంగా మహిళ మోర్చ నాయకురాలు మాట్లాడుతూ... నారీ శక్తి రాజకీయాల్లో మరింత బలపరిచేందుకు మహిళ బిల్లును తీసుకువచ్చేందుకు కేంద్రం ముందుకు వచ్చిందన్నారు. ఈ క్రమంలోనే బిల్లును పార్లమెంట్లో ప్రవేశపెట్టితే కాంగ్రెస్, ఇండియా కూటమి వ్యతిరేకించడం సరికాదన్నారు. మహిళల పట్ల వారికి చిత్తశుద్ధి లేదని తెలుస్తుందన్నారు. రానున్న రోజుల్లో మహిళ శక్తి ఎంటో కాంగ్రెస్ కు చూపుతామని అన్నారు. బీజేపీ కౌన్సిలర్ ధోని జ్యోతి మాట్లాడుతూ... దేశ వ్యాప్తంగా మహిళ లోకం రిజర్వేషన్ బిల్లు కోసం ఎదురు చూస్తుంటే కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు అడ్డుకోవడం సిగ్గు చేటన్నారు. బిల్లు అమలు కోసం ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కొన్ని రోజులుగా కృషి చేయగా మహిళలను రాజకీయంగా అణగదొక్కేందుకు కాంగ్రెస్ బిల్లుకు మద్దతు తెలపకపోవడం వారికి మహిళల పట్ల ఉన్న చిత్తశుద్ధి వెల్లడైందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలకు అన్ని పథకాలు అమలు చేస్తున్నామని గొప్పలు చెబుతుండగా చరిత్రాత్మకమైన మహిళ రిజర్వేషన్ బిల్లును ఎందుకు అడ్డుకున్నారో చెప్పాలని ప్రశ్నించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు బ్రహ్మనంద్, మహిళ మోర్చ్ నాయకురాలు జాదవ్ సుమన్, నాయకురాళ్లు గంగుబాయి, స్వప్న, రాధ, శ్రీలేఖ పాల్గొన్నారు.





# ఎండ వేడి నుంచి ఉపశమనం

**ఉట్నూర్‌లో ఈదురుగాలులతో కూడిన అకాల వర్షం**
**ఆదిలాబాద్‌లో అకస్మాత్తుగా మారిన వాతావరణం**
**హస్నాపూర్ ఎక్స్ రోడ్ పరిసరాల్లో భారీ వర్షం**
**ఉట్నూర్ వ్యాప్తంగా చిరుజల్లుల జోరు**

**ఉట్నూర్, ఏప్రిల్ 19 (ప్రభాత సమాచారం):**
గత కొన్ని రోజులుగా భానుడి భగభగలతో అల్లాడిపోయిన ఆదిలాబాద్ జిల్లా ప్రజలకు, ఆదివారం సాయంత్రం కురిసిన అకాల వర్షం కొంతమేర ఉపశమనాన్ని ఇచ్చింది. ఉదయం నుంచి సాయంత్రం వరకు తీవ్రమైన ఎండలు, ఉక్కపోతతో జనం ఉక్కిరిబిక్కిరయ్యారు. వేడిగాలుల తీవ్రతకు మధ్యాహ్నం వేళ రోడ్లపై జనం రాకపోకలు కూడా తగ్గిపోయాయి. అయితే, సాయంత్రం వేళ వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. ఆకాశం మేఘావృతమై, ఈదురుగాలులు వీచడంతో వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. మండలంలోని హస్నాపూర్ ఎక్స్ రోడ్ పరిసర ప్రాంతాల్లో వర్షం కాస్త భారీగా కురవగా, ఉట్నూర్ పట్టణంతో పాటు పలు గ్రామాల్లో చిరుజల్లులు కురిశాయి. ఆకస్మాత్తుగా వచ్చిన ఈ వర్షంతో ఉక్కపోత తగ్గి, ప్రజలు ప్రశాంతతను పొందారు. ఉదయం నుంచి వేడిమితో ఇబ్బంది పడిన స్థానికులకు ఈ అకాల వర్షం కాస్తంత ఊరటనిచ్చింది. వర్షం కురిసినప్పటికీ, ఈదురుగాలుల ప్రభావం వల్ల పలుచోట్ల చెట్లు ఊగిపోవడంతో ప్రజలు అప్రమత్తమయ్యారు. ఎండల తీవ్రత నుంచి ఉపశమనం లభించినా, అకాల వర్షం పడటంతో వాతావరణంలో వచ్చిన మార్పు స్థానికంగా చర్చనీయాంశమైంది.

# కోడిపుంజును కాపాడబోయి మృత్యు ఒడిలోకి

**జన్నారం మండలం కవ్వాల్ గ్రామంలో ఘటన**

**జన్నారం, ఏప్రిల్ 19 (ప్రభాత సమాచారం):**
ఒక చిన్న ప్రాణాన్ని కాపాడాలన్న ఆశ.. ఆ వ్యక్తి జీవితాన్ని అంధకారంలోకి నెట్టేసింది. ఎంతో ఆత్మీయంగా పెంచుకుంటున్న మూగజీవం ప్రమాదంలో పడిందని బావిలోకి దిగిన కండ్లే పోషన్న, తిరిగి ప్రాణాలతో బయటకు రాలేకపోయాడు. కోడిపుంజును కాపాడుదామన్న అతని మంచి మనసు.. చివరికి అతని కుటుంబంలో తీరని విషాదాన్ని మిగిల్చింది. కవ్వాల్ గ్రామంలో చోటుచేసుకున్న ఈ ఘటన స్థానికులను కంటతడి పెట్టించింది. మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని కవ్వాల్ గ్రామంలో శుక్రవారం సాయంత్రం ఒక హృదయ విదారక ఘటన చోటుచేసుకుంది. కోడిపుంజును రక్షించేందుకు బావిలోకి దిగిన కండ్లే పోషన్న (51) అనే వ్యక్తి ఊపిరాడక అపస్మారక స్థితిలోకి చేరుకుని, అక్కడే ప్రాణాలు విడిచాడు. గ్రామానికి చెందిన కండ్లే పోషన్న, శుక్రవారం సాయంత్రం అదే గ్రామంలోని పోడేటి పోశగౌడ్ ఇంటి ముందున్న చెదబావిలో పడిన కోడిపుంజును గమనించాడు. ఆ మూగజీవాన్ని కాపాడాలనే ఉద్దేశంతో పోషన్న బావిలోకి దిగాడు. అయితే, బావి అడుగున ఉన్న గాలి పీల్చడం కష్టంగా మారడం, ఆక్సిజన్ అందకపోవడంతో అతను ఒక్కసారిగా ఉక్కిరిబిక్కిరయ్యాడు. ఏం జరిగిందో తెలియకపోయేలోపే ఊపిరాడక అపస్మారక స్థితికి చేరుకుని బావిలోనే ఉండిపోయాడు. పోషన్న బావిలోకి దిగిన చాలా



సేపటి వరకు బయటకు రాకపోవడంతో అనుమానం వచ్చిన స్థానికులు ఆందోళన చెందారు. బావిలోకి తొంగి చూడగా, అతను స్పందన లేకుండా పడి ఉండటాన్ని గమనించారు. వెంటనే అప్రమత్తమైన గ్రామస్తులు సాహసోపేతంగా సహాయక చర్యలు చేపట్టి, బావిలో నుండి అతనిని బయటకు తీశారు. అయితే, అప్పటికే అతను మృతి చెందినట్లు నిర్ధారించుకుని కన్నీరుమున్నీరయ్యారు. సమాచారం అందుకున్న జన్నారం ఎస్సై గుర్రం ఉదరు కిరణ్ సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతుడి భార్య శాంతవ్వ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పంచనామా నిర్వహించిన పోలీసులు, పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. కుటుంబ సభ్యుల రోదనలతో కవ్వాల్ గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# శ్రీ వాసవి మాత జయంతోత్సవాల కరపత్రాల ఆవిష్కరణ

**నిర్మల్, ఏప్రిల్ 19 (ప్రభాత సమాచారం):**
నిర్మల్ జిల్లా కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి మాత ఆలయంలో నిర్వహించే శ్రీ వాసవి మాత జయంతోత్సవాలను విజయవంతం చేయాలని పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఆమెడ శ్రీధర్ పిలుపునిచ్చారు. ఆదివారం కరపత్రాలు ఆవిష్కరించిన ఆయన, ఈ నెల 18న ప్రారంభమైన ఉత్సవాలు 26 ఆదివారం వరకు కొనసాగుతాయని తెలిపారు. అదే రోజు అమ్మవారికి లక్ష పుష్పార్చన, అన్నప్రసాద వితరణ, సాయంత్రం 4.30 గంటలకు రథ శోభయాత్ర జరుగుతాయని పేర్కొన్నారు. ఆర్యవైశ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.





# దస్నాపూర్‌లో కోళ్ల దొంగతనం కేసు ఛేదన

**ముగ్గురు నిందితుల అరెస్ట్**
**షాపులో పనిచేసే కార్మికులే దొంగలుగా**
**మావల పోలీసుల అదుపులో ముగ్గురు.**
**రూ.56 వేల విలువైన 4 క్వింటాళ్ల కోళ్లతో పాటు ఆటో, బైక్ స్వాధీనం.**
**పరారీలో ఉన్న మరో నిందితుడి కోసం గాలింపు**

**ఆదిలాబాద్, ఏప్రిల్ 19 (ప్రభాత సమాచారం):**
ఆదిలాబాద్ పట్టణంలోని దస్నాపూర్ ప్రాంతంలో జరిగిన కోళ్ల దొంగతనం కేసును మావల పోలీసులు అతి తక్కువ సమయంలోనే ఛేదించారు. షాపులో పనిచేసే కార్మికులే దొంగలుగా మారి, యజమానిని మోసం చేసిన వైనం పోలీసుల విచారణలో వెలుగుచూసింది. ఈ మేరకు ముగ్గురు నిందితులను అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ కె. రాజశేఖర్ రెడ్డి తెలిపారు. దస్నాపూర్‌లోని సుగుణ చికెన్ సెంటర్ యజమాని కొలపాక సంజీవ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. ఏప్రిల్ 17 రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు షాపు వెనుక భాగంలో ఉన్న వైర్ మెష్, టిన్ షీట్లు కట్ చేసి లోపలికి ప్రవేశించారు. సీసీటీవీ వైర్లను ధ్వంసం చేసి, సుమారు 4 క్వింటాళ్ల బరువున్న కోళ్లను అపహరించారు. ఎస్ఐ కె. రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం వేగంగా దర్యాప్తు చేపట్టింది. ఈ దొంగతనంలో షాపులో పనిచేసే కార్మికులే కీలక పాత్ర పోషించినట్లు పోలీసులు గుర్తించారు. నిందితులు ఏ1, ఏ2లు గతంలో కూడా ఇలాగే దొంగతనం చేసినట్లు విచారణలో ఒప్పుకున్నారు. షాపులోని భద్రతా లోపాలు తెలిసిన వీరు, పక్కా ప్రణాళికతో మరోసారి దొంగతనం చేసి, ఆ కోళ్లను గుడిహత్నూర్‌లో విక్రయించేందుకు ఆటోలో తరలిస్తుండగా మావల బైపాస్ వద్ద పోలీసులకు చిక్కారు. ఈ కేసులో సయ్యద్ షా రెహాన్ ఉల్ హక్ అలియాస్ అమన్ (31), ఫిరోజ్ ఖాన్ అలియాస్ ఫిరోజ్ (36), ఎస్.కె. ముజాహిద్ అలీ (37)లను అరెస్టు చేశారు. ఇందులో ముబీన్ అనే వ్యక్తి రిసీవర్‌గా వ్యవహరించాడని, అతను ప్రస్తుతం పరారీలో ఉన్నాడని, అతని కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని పోలీసులు తెలిపారు. నిందితులపై భారతీయ న్యాయ సంహిత (దీచీా) సెక్షన్లు 331(4), 305(ఛు), 317(2) ఆర్/డబ్ల్యూ 3(5) కింద కేసులు నమోదు చేశారు. ఆదివారం వారిని జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ ముందు హాజరుపరచగా, రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ వెల్లడించారు. ఈ కేసును చాకచక్యంగా ఛేదించిన పోలీసు సిబ్బందిని పలువురు అభినందించారు.

# సమస్యల పరిష్కారానికి ఐక్యమే మార్గం



**జన్నారం, ఏప్రిల్ 19 (ప్రభాత సమాచారం):**
జన్నారం మండలంలోని మాలలందరూ ఐక్యంగా ఉండి, తమ సమస్యలను స్వయంగా పరిష్కరించుకోవాలని, తద్వారా సామాజికంగా బలోపేతం కావాలని మాల సంఘం నాయకులు పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన మాల సంఘం సమావేశంలో వారు మాట్లాడుతూ.. మాలలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ఐక్యత ఒక్కటే మార్గమని స్పష్టం చేశారు. సమావేశంలో వక్తలు మాట్లాడుతూ, మన చిన్నపాటి సమస్యల కోసం బయటి వ్యక్తులపై ఆధారపడకుండా, 'మాల సంఘం' వేదిక ద్వారానే వాటిని పరిష్కరించుకుందాం. సంఘటితంగా ఉన్నప్పుడే సమాజంలో మనకు తగిన గుర్తింపు లభిస్తుందని పేర్కొన్నారు. ప్రభుత్వం మాలల పట్ల తగిన ప్రాధాన్యత ఇవ్వడం లేదని, ఈ పరిస్థితుల్లో అందరం ఒక్కటిగా ఉండాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఇతర సంఘాల తరహాలోనే మాలలు కూడా ఐకమత్యంతో ఉండి, భవిష్యత్తులో చేపట్టే ఏ ఉద్యమానికైనా సిద్ధంగా ఉండాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మాల సంఘం నాయకులు బొట్ల సంజీవ్, అక్కవత్తుల దేవయ్య, పిట్ట రాజారావు, గద్దల పవన్ కుమార్, నల్ల తిరుపతి, మేకల స్వామి తదితరులు పాల్గొన్నారు.



# ఇంద్రవెల్లి గాయానికి 45 ఏళ్లు

## నెత్తుటి జ్ఞాపకం..! మానని గాయం..!!



**(ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి)**

ఇంద్రవెల్లి గాయానికి 45ఏళ్లు నిండాయి. అడవి గుండేకు తగిలిన గాయం నాలుగు దశాబ్దాలుగా రగులుతూనే ఉంది. భూమి కోసం అడవి బిడ్డలు చేసిన పోరాటంపై రాజ్యాం చేసిన మరణకాండే ఇంద్రవెల్లి ఘటన. అడవి బిడ్డలు బుక్కెడు బువ్వ కోసం పడరాని కష్టాలు పడుతున్న రోజులు. రెండు కాళ్ల ఆదునిక మృగాల తాకిడికి అడవి అడవంతా అల్లాడింది. దళారులు, వ్యాపారులు, ఆటవీ అధికారులు, పోలీసుల చేతిలో అడవి బిడ్డల బతుకులు దోపిడికి పిడనకు గురైయ్యాయి. అడవిలో ఆకుల దోపిడి.. అటవీ పంట దోపిడి.. అఖరుకు అడవిలో విచే గాలి సైతం దోపిడినే.. అడవి బిడ్డలు ఊపికి ఆడక ఉక్కిరి బిక్కిరి అయ్యారు. చిట్టడవులు చీకట్లో చిక్కి శల్యమయ్యాయి. ఆ మారుమూలల్లోకి వెలుగు రేఖలు ప్రసరించలేదు. అక్కడంతా చీకటి.. దళారులు దోపిడీ.. అక్కడ అమయకులను బాదుతున్న పోలీసులు లాఠీలు.. అడవి బిడ్డలు నోరు విప్పితే చాలు చావబాదే రోజులు.. అడవి బిడ్డలు ఆత్మరక్షణ కోసం నడుం బిగించక తప్పని పరిస్థతి.. ఆ తరుణంలోనే భూమి సమస్యకై పోరుబాట పడదామని రైతు కూలీ సంఘం అడవి బిడ్డలను సమీకరించింది. అటవి అధికారుల, భూ స్వాముల దౌర్జన్యాలను ఎదురించడం మొదలు పెట్టారు. దీంతో గూడాల్లో బుట్ల చప్పుడు ప్రారంభం అయింది. అడవి బిడ్డల పోరాటం మరింత ఉద్రుతం అయింది. తూడుం మోగించి సమావేశాలు నిర్వహించి ఉద్యమాన్ని ఉద్రుతం చేశారు. అడవి బిడ్డలను పట్టిపీడిస్తున్న భూమి సమస్యను పరిష్కరించుకునేందుకు రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో పోరు బాట పట్టారు. సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకేల్లడానికి నిర్ణయించుకున్నారు. అప్పటి పీపుల్స్‌వార్ అనుబంద సంస్థ రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో 1981, ఎప్రిల్ 20న ఇంద్రవెల్లిలో బహిరంగ సభ నిర్వహించడానికి గిరిజన గ్రామాల్లో తుడం మోగించి ప్రచారం చేశారు. ఆదిలాబాద్ జిల్లా గిరిజన రైతు కూలీ సంఘం అధ్యక్షుడు హన్మంతరావ్‌కు సభ జరుపుకోవడానికి మొదట పోలీసులు అనుమతి ఇచ్చారు.

ఆ రోజు ఇంద్రవెల్లి సంత. జిల్లా అంతటా.. రాష్ట్ర మంతటా.. ఈ సభ గురించి విస్తృత ప్రచారం జరిగింది. ఇంద్రవెల్లి నలువైపుల నుంచి అడవి నుంచి కొనల నుంచి జనం చీమల దండుగా రావడం ప్రారంభం అయింది. అఖరి క్షణాన సభకు అనుమతి నిరాకరించినట్లు 144 సెక్షన్ నిషేదయాజ్ఞలు ప్రకటించి ప్రభుత్వం వందలాది మంది పోలీసులనుదించి పోలీసు వాహనాలకు స్పీకర్లు అమర్చి సభకు ఎవరు రావద్దని పోలీసులు ప్రచారం చేశారు. 144 సెక్షన్ అంటే తెలియని అడవి బిడ్డలు ప్రకటనలు అర్థంకాక, పోలీసులు అఖరి క్షణంలో అనుమతిండం లేదని తెలియక ఇంద్రవెల్లి వైపు సాగారు. పోలీసులు అన్ని వైపుల మోహరించి బస్సులు, వాహనాలు నిలిపివేసి చేట్లమీద తూపాకులు పెట్టుకుని కూర్చున్నారు. బస్సులో వచ్చే వారిని ఇంద్రవెల్లిలో దిగకుండ అడ్డుకున్నారు. దిగిన వారిని ఆరెస్టు చేశారు. ఈ విధంగా ఇంద్రవెల్లిని పోలీసులు దిగ్బందం చేశారు. మద్యాహ్నం 3 గంటలకు ఇంద్రవెల్లి జనసముహంతో నిండిపోయింది. సమావేశానికి గిరిజనులు హజరు కాకుండ చేయడానికి పోలీసుల చేసిన ప్రయత్నాలు అన్ని విఫలం అయ్యాయి. ఇంద్రవెల్లి జనసంద్రం అయింది. పోలీసులు తుకాపాలు ఎక్కువ పెట్టి జనాన్ని అదుపు చేసే ప్రయత్నం చేశారు. అయిన జనసందోహంలో మాటా మాటా పేరిగి కాల్పులకు దారి తీసింది. ఆదిలాబాద్ ఆర్డీవో కాల్పులకు ఆదేశాలు జారీ చేశారు. వెంటనే పోలీసులు కాల్పులు ప్రారంభించి పిట్టలను కాల్చినట్లు కాల్చారు. అడవి బిడ్డలు చేల్లచేదురై అడవుల వెంట పరుగెత్తారు. పచ్చని చేట్లపై రక్తపు మరకలు అంటాయి. కరుడు గట్టిన మెఘాలు, తీర్చులేని దరణి మాత దాహాన్ని గోండుల రక్తం తీర్చింది. అనేక మంది నేల కొరిగారు. వందలాది మంది గాయపడ్డారు. ప్రభుత్వ లెక్కల ప్రకారం 13 మంది మృతి చెందినట్లు ప్రకటించగా దాని సంఖ్య ఎన్నో రేట్లు ఉంటుందని పౌర హక్కుల సంఘాలు అప్పట్లో పేర్కొన్నాయి. చాలా శవాలు ఆదిలాబాద్‌లో పోలీ

- 44 ఏళ్ల తర్వాత అధికారికంగా నిర్వహణ
- ప్రభుత్వ ఆధ్వర్యంలో ఏర్పాటు
- హాజరు కానున్న జిల్లా ఇన్‌చార్జీ మంత్రి సీతక్క, ప్రజాప్రతినిధులు
- స్మృతివనంలో కళకళలాడుతున్న స్తూపం
- చివరి దశకు స్మృతి వనం పనులు
- అమాయక గిరిజనుల నెత్తురు చిందడానికి కారణమేంటి?
- ఆ రోజు ఏం జరిగింది?
- నేటికీ చెరగని స్మృతులు
- ఇంద్రవెల్లి ఘటనకు 45 ఏళ్లు
- నేడు ఇంద్రవెల్లి అమరవీరుల సంస్మరణ దినోత్సవం

సులు రహస్యంగా దహానం చేశారు. జీపులలో గుట్టగుట్టలుగా వేసి క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించారు. కాళ్లు కోల్పోయి.. శరీర భాగాలు దెబ్బతిని, నడువలేని వారిని కూడా ఆస్పత్రిలో గోలుసులు కట్టి ఉంచారు. పోలీసుల భయానికి భయపడి పారిపోయిన వారికి వైద్య సహాయం అందలేదు. ఇతర ప్రాంతాల నంచి ఇంద్రవెల్లికి వచ్చి చిక్కిపోయిన వారు పోలీసుల వలలోకి చిక్కి దారుణ హింసకు గురైయ్యారు. ఇంతటి దారుణానికి పోలీసులు ఎందుకు ఓడిగట్టారో.. కాల్పులకు దారి తీసిన పరిస్థితులు ఎమిటో ప్రశ్నార్థకంగానే మిగిలిపోయయి. ఇప్పటికి ఇంద్రవెల్లి సంఘటన అడవి బిడ్డలను కదిలిస్తునే ఉంది. ఇంద్రవెల్లి మరణహొామం తరువాత రెండవ తరానికి కూడ ఎలాంటి ఫలాలు అందలేదు. భాదితులకు నష్టపరిహారం అందలేదు. కొంత మందికి భూమి హక్కు పట్టాలు దొరికిన ఇంకా వేలాది మందికి పట్టాలు రాలేదు. రుణాలు లేవు. ఐటీడీఏ సంక్షేమ పథకాలు విస్తృత పర్చడం విఫలం అయింది. విద్య, వసతి సౌకర్యాలు అంతంత మాత్రంగానే ఉన్నాయి. పౌష్టికాహారం అందకపోవడం విషజ్వరాల బారిన పడ్డ వారికి వైద్య సౌకర్యాలు అంతంత మాత్రంగానే ఉన్నాయి. పౌష్టికాహరం లోపంతో రక్తహీనత ఏర్పడి అడవి బిడ్డలు ప్రాణాలు కోల్పోతున్నారు. పోడు వ్యవసాయం చేసే ఆదివాసులకు ఒక నమ్మకం, ఒక సంప్రదాయం ఉంటుంది. ఏ ప్రదేశం చనిపోతే వారు ఎక్కడికి వెల్లిన తిరిగి అదే ప్రదేశానికి వచ్చి నివాళ్లు ఆర్పించడం సంప్రదాయం. కాని ఇంద్రవెల్లి అమరవీరుల కోసం నివాళ్లు ఆర్పించేందుకు దశాబ్దాల పాటు అనుమతులు ఇవ్వలేదు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తరువాత అమరవీరుల స్థూపం వద్ద నివాళ్లు ఆర్పించేందుకు అనుమతులు ఇస్తున్నారు. ఇంద్రవెల్లి కాల్పుల్లో మరణించిన ఆదివాసుల జ్ఞానకార్థం దేశంలో అపూర్వమైన స్థూపం నిర్మాణాన్ని రైతు కూలీ సంఘం అధ్యక్షుడు గంజీ రామారావ్ స్థూపం నిర్మాణం చేపట్టారు. ఇందు కోసం చైనాకు వెల్లి అక్కడ ఉన్న స్థూపాన్ని చూసి ఆధ్యాయనం చేసి తానే స్వయంగా ఇంద్రవెల్లిలో నిలబడి 83 అడుగుల ఎంతైన స్థూపాన్ని నిర్మాణం చేయించాడు. కాని స్థూపం నిర్మాణం అయిన తరువాత అక్కడ ఎలాంటి సభలు, సమావేశాలు జరగలేదు. తీవ్ర నిర్బంధం కొనసాగించడంతో అడవి బిడ్డలు ఎవరు కూడా స్థూపం వైపు తొంగిచూడకుండానే గ్రామాల్లో సంస్మరణ సభలు నిర్వహించుకునేవారు. 1986 మార్చి 19న గుర్తు తెలియని వ్యక్తులు స్థూపాన్ని డైనమెట్లతో పేల్చేచారు. స్థూపం నెలమట్టం అయిన తరువాత అడవి బిడ్డల్లో నెలకోని ఉన్న నిరాశ, నిస్పృహలను తోలగించడానికి 1987లో ఎన్టీ రామారావ్ ప్రభుత్వం ప్రభుత్వ నిధులతో స్మారక స్థూపాన్ని నిర్మించింది. ఇంద్రవెల్లిలో అడవి బిడ్డల చిందించిన రక్తం... అడవి ఒడిలో అనేక పరినామాలకు దారితీసింది. అనేక ఉద్యమాలకు బాటలు వేసింది. సంఘటన జరిగి 44 ఎళ్లు గడిచిన ఇప్పుడిప్పుడే గిరిజన ప్రాంతాల్లో మార్పులు కనిపిస్తున్నాయి. ఇప్పటికి తాగునీరు, వైద్యం అందని ద్రాక్షగానే మిగిలింది. హక్కుల కోసం అడవి బిడ్డల పోరాటాలు కోనసాగుతునే ఉన్నాయి.



1981 ఏప్రిల్ 20న ఇంద్రవెల్లిలో జరిగిన పోలీసు కాల్పుల్లో తీవ్రంగా గాయపడ్డ ఆదివాసి మహిళా వెట్టి ఇస్రుబాయిని హైదరాబాద్ ఉస్మానియా ఆస్పత్రిలో సంకెళ్ళతో బంధించి చికిత్స చేస్తున్న దృశ్యం. (44 ఏళ్ళ నాటి చిత్రం)




## అమరుల కుటుంబాలను ఆదుకున్న మాజీ ఎంపీ సోయం..

1981 ఏప్రిల్ 20న పోలీస్ కాల్పుల్లో అమరులైన గిరిజనుల కుటుంబాలతో పాటు క్షతగాత్రులైన కుటుంబాలను మాజీ ఎంపీ, రాజ్ గోండు సేవా సమితి రాష్ట్ర శాఖ అధ్యక్షుడు సోయం బాపూరావు వారిని గుర్తించి వారి కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేశారు. సోయం బాపూరావు ఎంపికైన రెండవ సంవత్సరం అమర వీరుల దినోత్సవం రోజున ఇంద్రవెల్లి అమరులకు నివాళులు అర్పించిన అనంతరం వారి కుటుంబాలకు, ఒక్కొక్క కుటుంబానికి పది వేల రూపాయలు నగదుగా అందజేశారు.





# అడవుల సంరక్షణకు బాధ్యతగా పాటుపడాలి

**కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో అటవీ శాఖ ఆధ్వర్యంలో పలు సంక్షేమ కార్యక్రమాలు**
**పెంచికల్పేట్, బెజ్జూర్, చింతలమానేపల్లి, సిర్పూర్ మండలాల్లో అభివృద్ధి పనుల ప్రారంభం**
**గ్యాస్ సిలిండర్లు, సోలార్ లైట్లు, చేతి పంపుల పంపిణీ**
**పునరుద్ధరించిన రేంజ్ ఆఫీసు ప్రారంభం**

**బెజ్జూర్, ఏప్రిల్ 19 (ప్రభాత సమాచారం)**
ప్రజలు అడవుల సంరక్షణకు బాధ్యతగా పాటుపడాలని ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు అన్నారు. బెజ్జూరు మండలంలోని ఇందుర్‌గాం గ్రామంలో సలుగుపల్లి, జైహింద్‌పూర్, సుస్మీర్, పెంచికలపేట మండలంలోని ఆగర్‌గూడ, గుండెపల్లి అటవీ ప్రాంత గ్రామాల ప్రజలకు అటవీ శాఖ ఆధ్వర్యంలో జిల్లా అటవీ సంరక్షణాధికారి నీరజ్‌కుమార్ టిబ్రెవాల్‌తో కలిసి గ్యాస్ రీఫిలింగ్, నాన్‌స్టిక్ స్టవ్‌లు, సోలార్ లైట్లు ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అటవీ ప్రాంత గ్రామాల ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా అటవీశాఖ పెట్టుకుందని ఈ సందర్భంగా వారిని అభినందించారు. అడవులతోనే మానవాళికి మనుగడ ఉంటుందని అడవుల నరికి వేత, వన్యప్రాణుల వేట చేయవద్దని సూచించారు. అటవీ శాఖ పెద్ద ఎత్తున సంక్షేమ కార్యక్రమాలను చేపడుతుందని అడవుల రక్షణ కోసం ప్రజలు తమ వంతుగా కృషి చేయాలన్నారు. పోగు భూముల సమస్యల త్వరలోనే పరిష్కార మార్గానికి చూపెడతామని పేర్కొన్నారు. గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు ఎన్ని మంజూరయ్యాయని, ఇంటి నిర్మాణం ఏ దశలో ఉందని అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో మరో 20 ఇందిరమ్మ ఇండ్లు మంజూరుకు కృషి చేస్తామని తెలిపారు. జిల్లా అటవీ అధికారి నీజర్‌కుమార్ టిబ్రెవాల్ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో అటవీ ప్రాంతం టేకు చెట్టకు నిలయంగా మారిందని వాటిని కాపాడేందుకు ప్రజలు కృషి చేయాల్సిన అవసరం ఉందని, అటవీ ప్రాంతంలో నీళ్లు లేచి నోట బోర్లు వేసి వసతి కల్పిస్తామని తెలిపారు. వంట చెరుకుపై ప్రజలు ఆధార పడకుండా ఉండేందుకు గ్యాస్‌లు ఇస్తున్నామని ఇది అడవుల రక్షణకు ఉపయోగుతుందన్నారు. ఐఎస్ఎఫ్ శిక్షణ అధికారి భార్గవ్ కుమార్, ఎఫ్‌డీఓ అప్పయ్య, రేంజ్ అధికారి మునవీర్, డిప్యూటీ రేంజ్ అధికారి శ్రావణ్‌కుమార్, ఎంపీడీవో మహేందర్‌రెడ్డి, సెక్షన్ అధికారి సోఫియా బేగం, బీట్ అధికారులు వెంకటేష్, సత్యనారాయణ పాల్గొన్నారు.



## హైకోర్టు బార్ ఆసోసియేషన్ అధ్యక్షుడికి సన్మానం

**బోథ్, ఏప్రిల్ 19 (ప్రభాత సమాచారం):**
తెలంగాణ హైకోర్టు బార్ ఆసోసియేషన్ అధ్యక్షులు, న్యాయవాది సింగిడి సురేందర్ రెడ్డిని ఆయన స్వగ్రామమైన కౌటా (బి) గ్రామంలో గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. అధ్యక్షునిగా ఎన్నికైన అనంతరం గ్రామస్తుల కోరిక మేరకు ఆయన పుట్టి పెరిగిన గ్రామానికి తొలిసారిగా రావడం జరిగింది. ఈ సందర్భంగా ఆయనను గ్రామ సర్పంచ్ ఓరుగంటి స్వామితో పాటు, గురుడకాపు సంఘం, మున్నూరు కాపు సంఘం, గ్రామ అభివృద్ధి కమిటీ, యువజన సంఘాల ఆధ్వర్యంలో, ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీత, బార్ ఆ సోసియేషన్ అధ్యక్షులు న్యాయవాది సురేందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామస్తులు చూపించిన ఆధార అభిమానులను మరవలేమని గ్రామానికి భవిష్యత్తులో సేవ చేసేందుకు తన వంతు కృషి చేస్తానని ఆయన అన్నారు.

## మహిళా రిజర్వేషన్ పేరుతో బీజేపీ రాజకీయ కుట్ర



- **గొర్ల రాజు యాదవ్**
- **ఓబీసీ మహిళలకు రిజర్వేషన్లు కల్పించకపోవడం బిల్లులో అతిపెద్ద లోపం...**
- **2023లో ఆమోదించిన చట్టాన్ని వెంటనే అమలు చేయాలని డిమాండ్**
- **మహిళా హక్కుల కోసం రాహుల్ గాంధీ పోరాడుతుంటే, బీజేపీ కాలయాపన చేస్తోందని విమర్శ**

**బోథ్, ఏప్రిల్ 19 (ప్రభాత సమాచారం):**
మహిళా రిజర్వేషన్ బిల్లు పేరుతో భారతీయ జనతా పార్టీ దేశ రాజకీయాలను ప్రభావితం చేసేలా కుట్రలు పన్నుతోందని బోథ్ బ్లాక్ ఆత్మ చైర్మన్ గొర్ల రాజు యాదవ్ విమర్శించారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీజేపీ ప్రభుత్వానికి చిత్త శుద్ధి ఉంటే, ఎలాంటి సాకులు చూపకుండా 2023లో ఆమోదించిన మహిళా రిజర్వేషన్ చట్టాన్ని వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో మహిళా హక్కుల కోసం కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నిరంతరం పోరాడుతుంటే, బీజేపీ మాత్రం ఇటువంటి బిల్లులతో ప్రజలను తప్పుదారి పట్టిస్తోందని ఆరోపించారు. కేంద్రం ప్రవేశపెట్టిన మహిళా రిజర్వేషన్ బిల్లులో ఓబీసీ మహిళలకు ప్రత్యేక రిజర్వేషన్లు కల్పించకపోవడం పెద్ద లోపమని, ఇది మహిళల పట్ల బీజేపీకి ఉన్న వివక్షను సూచిస్తుందని ఆయన పేర్కొన్నారు. మరో వైపు, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకుంటున్న నిర్ణయాలు మహిళా అభివృద్ధికి ఎంతో దోహదపడుతున్నాయని రాజు యాదవ్ ప్రశంసించారు. ఈ సమావేశంలో బోథ్ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు మెరుగు నరసింహ దాస్, మాజీ ఎంపీటీసీ కురుమే మహేందర్, సహకార సంఘం మాజీ డైరెక్టర్ ఉమేష్, భోజన్న, ఆత్మ డైరెక్టర్ రహీముద్దీన్, తిరుపతి రెడ్డి, విజయ రెడ్డి పాల్గొన్నారు.



## ఆదిలాబాద్‌లో ఆర్యవైశ్య భవన్ ప్రారంభం

- **అగ్రకులాల్లోని పేదల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి**
- **నూతన భవనాన్ని ప్రారంభించిన ఆర్యవైశ్య కార్పొరేషన్ రాష్ట్ర చైర్‌పర్సన్ సుజాత గుప్తా, మాజీ మంత్రి జోగు రామన్న**
- **సంఘటితంగా ఉంటేనే హక్కుల సాధన సాధ్యం**
- **భవన ప్రారంభోత్సవంలో నేతల ఉద్ఘాటన**

**ఆదిలాబాద్, ఏప్రిల్ 19 (ప్రభాత సమాచారం):**
అగ్ర కులాల్లోని పేదల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని ఆర్యవైశ్య కార్పొరేషన్ రాష్ట్ర చైర్‌పర్సన్ కల్వ సుజాత గుప్తా అన్నారు. ఆదిలాబాద్ నూతనంగా నిర్మించిన ఆర్యవైశ్య భవన్ ను మాజీ మంత్రి జోగు రామన్న, మున్సిపల్ చైర్పర్సన్ బండారి అనూష లతో కలిసి ఆమె ప్రారంభించారు. ముందుగా ఉమామహేశ్వర ఆలయంలో అధితులు ప్రత్యేక పూజాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన సంఘ భవనాన్ని లాంఛనంగా ప్రారంభించిన నిర్వహకులను పలు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సుజాత గుప్తా మాట్లాడుతూ... పేద ఆర్యవైశ్యుల కోసం నిర్మించిన భవనానికి గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో అప్పటి మంత్రి జోగు రామన్న ఎంతో కృషి చేశారని గుర్తు చేశారు. ఆర్యవైశ్యులంటే అపదలో ఉన్నవారికి అండగా నిలిచే వారని, మూడు కో నిర్మంచిన ఈ భవనానికి ప్రభుత్వాలతో పాటు పలువురు స్వచ్ఛందంగా సహూరించడంతో భవనాన్ని పూర్తి చేసుకున్నామన్నారు. అనంతరం మాజీ మంత్రి జోగు రామన్న మాట్లాడుతూ వెనకబడిన ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకే కాకుండా అగ్రకులాలైన బ్రహ్మణ, ఆర్యవైశ్య, రెడ్డి సామాజిక వర్గాలకు సైతం సొంత భవనాల నిర్మాణాలకు కేసీఆర్ ప్రభుత్వంలో నిధులు మంజూరు చేయడం జరిగిందని గుర్తు చేశారు. రాజకీయాలకు అతీతంగా వెనకబడిన ప్రజల అభివృద్ధికి కోసం ప్రభుత్వాలు కృషి చేయాలన్నారు. ఐక్యంగా ఉంటూ హక్కుల సాధన కోసం పోరాడాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ జోగు శైలజ, మున్సిపల్ మాజీ చైర్మన్ రంగినేని మనిషా, ఆదిలాబాద్ డివిజన్ ఆత్మ చైర్మన్ సంతోష్, బీఆర్ఎస్ నాయకులు అజయ్. యాసం నర్సింగ్, ఆర్యవైశ్య సంఘం నాయకులు రాజేశ్వర్ కొత్తవార్, జనగం సంతోష్, ప్రదీప్ కుమార్, బాశెట్టివార్ సంజయ్, జయసుధ, తదితరులు పాల్గొన్నారు.

# దాబాల్లో అక్రమ మద్యం దందా

**యజమానులు, వినియోగదారులపై పోలీసుల కొరడా**
**చందా (టి) శివారులోని రాజ్ దాబా, ఫుడ్ విల్లాపై పోలీసుల ఆకస్మిక దాడులు**
**మద్యం విక్రయించిన ఇద్దరు యజమానులు, మద్యం తాగుతున్న నలుగురిపై కేసులు..**
**దాబాల్లో మద్యం సేవిస్తే కఠిన చర్యలు తప్పవు**
**రూరల్ సీఐ కె. ఫణిధర్ హెచ్చరిక**



**ఆదిలాబాద్, ఏప్రిల్ 19 (ప్రభాత సమాచారం):**
ఆదిలాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని దాబాలలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్నా, వాటిని ప్రోత్సహిస్తున్నా కఠిన చర్యలు ఉంటాయని రూరల్ సీఐ కె. ఫణిధర్ హెచ్చరించారు. నిబంధనలకు విరుద్ధంగా దాబాలలో మద్యం విక్రయిస్తున్నారన్న సమాచారంతో పోలీసులు ఆకస్మిక దాడులు నిర్వహించి, యజమానులతో పాటు మద్యం సేవిస్తున్న వారిపై కూడా కేసులు నమోదు చేశారు. ఆదిలాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని చందా (టి) గ్రామ శివారులో రాజ్ దాబా, ఫుడ్ విల్లా దాబాలు ఉన్నాయి. అనుమతులు లేకుండా ఈ దాబాలలో మద్యం విక్రయిస్తూ, వినియోగదారులు మద్యం తాగేందుకు యజమానులు ప్రోత్సహిస్తున్నట్లు పోలీసులకు ఫిర్యాదులు అందాయి. ఈ మేరకు పోలీసులు దాడులు నిర్వహించగా, దాబాలలో మద్యం సేవించడం బయటపడింది. ఈ వ్యవహారంలో రాజ్ దాబా యజమాని చందా రాకేష్, ఫుడ్ విల్లా దాబా యజమాని లంక ప్రవీణ్‌లపై పోలీసులు కేసులు నమోదు చేశారు. అదే సమయంలో, అక్కడ మద్యం సేవిస్తున్న ఆదిలాబాద్ పట్టణానికి చెందిన డేవిడ్, ప్రమోద్, రవికృష్ణ, సంజీవ్‌లపై కూడా కేసులు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు. ఈ దాడుల్లో రెండు మద్యం బాటిళ్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. దాబాలలో మద్యం సేవించేందుకు ఎలాంటి అనుమతులు లేవని సీఐ స్పష్టం చేశారు. “ఎవరైనా సరే చట్ట వ్యతిరేకంగా దాబాలలో మద్యం అమ్మినా, తాగినా ఉపేక్షించేది లేదు. ఇటువంటి అక్రమాలకు పాల్పడితే యజమానుల పైన, వినియోగదారుల పైన చట్టపరమైన కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ప్రజలు ఇటువంటి అసాంఘిక కార్యకలాపాలను గమనిస్తే పోలీసులకు సమాచారం అందించాలన్నారు.




## వాల్మీకి రామాయణానికి ఇళయరాజా స్వరాలు!

భారతీయ సంగీత శిఖరం, మాస్ట్రో ఇళయరాజా మరో అద్భుతమైన ఆధ్యాత్మిక ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టారు. బాలీవుడ్ నుంచి ప్రతిష్టాత్మక 'వాల్మీకి రామాయణం' రాబోతుండగా ఈ చిత్రానికి ఆయన సంగీతం అందించబోతున్నాడు. ఈ విషయాన్ని తెలియజేస్తూ, ఇదొక ఆధ్యాత్మిక కలయిక.. సంగీతం ఇప్పుడు ఒక నైవేద్యం అంటూ చిత్ర బృందం సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది.భావనా తల్వార్ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రం, వాల్మీకి మహర్షి రచించిన అసలు సిసలు రామాయణ ఇతిహాసాన్ని వెండితెరపై ఆవిష్కరించనుంది. ఇప్పటికే భారీ అంచనాలు ఉన్న ఈ చిత్రానికి ఇళయరాజా తన సంగీతంతో ప్రాణం పోయనున్నారు. విజువల్స్ మరియు సంగీతం పరంగా అత్యున్నత ప్రమాణాలతో రూపుదిద్దుకుంటున్న ఈ చిత్రం 2026 అక్టోబర్ 2న గాంధీ జయంతి సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.





## వణికించడానికి వస్తున్న ప్రశాంత్ నీల్ '418'

మాస్ సినిమాలతో బాక్సాఫీస్‌ను షేక్ చేసే దర్శకుడు ప్రశాంత్ నీల్, ఇప్పుడు రూట్ మార్చి హారర్ ప్రాజెక్టుతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఈ సినిమా పేరు '418'. హారర్-కామెడీ చిత్రాల హవా నడుస్తున్న ఈ రోజుల్లో, వాటన్నింటికీ భిన్నంగా ప్రేక్షకులను వణికించే ప్యూర్ హారర్ మూవీగా ఇది రూపొందుతోంది. దర్శకుడు కీర్తన్ నాదగౌడ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. "హారర్ సినిమాల్లో నవ్వింది చాలు.. ఇక భయపడాల్సిన సమయం వచ్చింది" అనే ట్యాగ్‌లైన్‌తో ఈ సినిమా పోస్టర్ బయటకు వచ్చింది. అంటే, ఈ సినిమాలో కామెడీకి అస్సలు చోటు ఉండదని, కేవలం భయం, మిస్టరీ మాత్రమే ప్రధానాంశంగా ఉంటాయని చిత్రబృందం స్పష్టం చేస్తోంది. విడుదలైన టైటిల్ పోస్టర్ చూస్తేనే ప్రేక్షకులకు గూస్‌బంప్స్ రావడం ఖాయం. రక్తం మరకలతో ఉన్న ఒక తలుపు, దానిపై '418' అనే నంబర్ ఉంచడం చూస్తుంటే, ఇందులో ఏదో పెద్ద మిస్టరీ ఉందని అర్థమవుతోంది. ఇది కేవలం దెయ్యాల కథా లేక సైకలాజికల్ థ్రిల్లరా అనేది తెలియాలంటే సినిమా రిలీజ్ వరకు ఆగాల్సిందే.ఈ సినిమాకు ఉన్న అతిపెద్ద ప్లస్ పాయింట్ ప్రశాంత్ నీల్. ఆయన సినిమాల్లో ఉండే డార్క్ థీమ్, ఇంటెన్స్ యాక్షన్, ఈ హారర్ మూవీకి కూడా తోడైతే బ్లాక్ బస్టర్ హిట్ అవడం ఖాయం. మైత్రీ మూవీ మేకర్స్ వంటి పెద్ద నిర్మాణ సంస్థ, ప్రశాంత్ నీల్ లాంటి విజనరీ దర్శకుడు కలిసి ఈ సినిమాను సమర్పిస్తుండటంతో, ఇది పాన్ ఇండియా స్థాయిలో భారీ అంచనాలను క్రియేట్ చేస్తోంది. మాస్ డైరెక్టర్ హారర్ ప్రపంచంలోకి అడుగుపెడుతుండటంతో ఆడియన్స్‌లో ఆసక్తి రెట్టింపు అయ్యింది. ఈ చిత్రంలో సూర్య రాజ్, చరణ్ లక్కరాజు, ప్రీతి పగడల్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. నటుల ఎంపికలో కూడా కొత్తదనం కనిపిస్తోంది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ వేగంగా జరుగుతోంది. హారర్ సినిమాలను ఇష్టపడే వారికి '418' ఒక సరికొత్త అనుభవాన్ని ఇస్తుందని చిత్రయూనిట్ నమ్మకంగా ఉంది. ప్రశాంత్ నీల్ సపోర్ట్ ఉంది కాబట్టి, మేకింగ్ పరంగా కూడా సినిమా హాలీవుడ్ స్థాయి క్వాలిటీతో ఉండే అవకాశం ఉంది.

## 'మైసా' కోసం రష్మిక కసరత్తులు




'పుష్ప' ఫ్రాంఛైజీ, 'యానిమల్' 'ఛావా' చిత్రాలతో జాతీయ స్థాయిలో పేరుప్రఖ్యాతుల్ని సంపాదించుకుంది అగ్ర నాయిక రష్మిక మందన్న. తాజాగా ఆమె 'మైసా' చిత్రంతో కెరీర్‌లోనే ఓ ఛాలెంజింగ్ రోల్‌ని పోషిస్తున్నది. ఈ యాక్షన్ థ్రిల్లర్‌కు రవీంద్ర పుల్లె దర్శకత్వం వహిస్తున్నారు. ఇందులో గిరిజన తెగకు చెందిన గోండ్ మహిళగా కనిపించనుంది రష్మిక మందన్న. ఇప్పటికే విడుదల చేసిన ప్రచార చిత్రాలు సినిమాపై అంచనాల్ని పెంచాయి. ఈ సినిమాలోని యాక్షన్ ఘట్టాల కోసం రష్మిక మందన్న ప్రతిరోజూ 8 గంటల కఠోర శిక్షణ తీసుకుంటున్నది. అంతర్జాతీయ యాక్షన్ డైరెక్టర్ ఆండిలాంగ్ పర్యవేక్షణలో బ్యాంకాక్‌లో ఈ ట్రెయినింగ్ జరుగుతున్నది. 'మైసా' కథ విన్న తర్వాత పాత్ర కోసం తాను శారీరకంగా, మానసికంగా మరింత దృఢంగా కనిపించాలని రష్మిక నిర్ణయించుకుందని, యాక్షన్ ఘట్టాలన్నీ సహజంగా కనిపించాలనే లక్ష్యంతో బ్యాంకాక్‌లో స్టంట్స్, కంబాట్ ట్రెయినింగ్ తీసుకుంటున్నదని మేకర్స్ తెలిపారు. శనివారం ఇందుకు సంబంధించిన పోస్టర్స్‌ను విడుదల చేశారు. త్వరలో కేరళలో 16రోజుల పాటు జరిగే కీలక యాక్షన్ షెడ్యూల్ కోసం రష్మిక మందన్న ఈ శిక్షణ తీసుకుంటున్నది. ఈ చిత్రానికి సంగీతం: జేక్స్ బిజోయ్, నిర్మాతలు: అన్‌ఫార్ములా ఫిల్మ్స్, రచన-దర్శకత్వం: రవీంద్ర పుల్లె.

# గోదావరి తీరంలో 'మృత్యు వల'





- పంది గోలీల పేలుడుతో మూగజీవాల విలవిల
- బాదంపల్లి గోదావరి రేవులో విషాదకర ఘటన
- మేతకు వెళ్లిన గేదెల నోట్లో పేలిన 'పంది గోలీలు'
- అటవీ ప్రాంతంలో దుండగుల అమానుష చర్యకు మూడు గేదెలకు తీవ్ర గాయాలు
- నుజ్జునుజ్జైన ముఖభాగాలు
- వన్యప్రాణుల వేట కోసం పెట్టిన ప్రమాదకర ఉచ్చులపై భగ్గుమంటున్న గ్రామస్తులు
- రంగంలోకి దిగిన పోలీసులు...

**జన్నారం, ఏప్రిల్ 19 (ప్రభాత సమాచారం):**
**'ప్రశాంతంగా మేత మేస్తున్న మూగజీవాల ఆక్రందన.. ఒక్కసారిగా వినిపించిన భీకర పేలుడు శబ్దం.. నెత్తురోడిన ముఖాలు.. అడవిలో వన్యప్రాణులను వేటాడేందుకు దుండగులు పన్నిన 'మృత్యు వల' మూడు గేదెల పాలిట శాపమైంది. కడుపు నింపుకోవడానికి వెళ్లిన ఆ మూగజీవాలు, మనుషుల స్వార్థానికి, క్రూరత్వానికి బలైపోయిన తీరు చూస్తుంటే ఎవరికైనా గుండె తరుక్కుపోవాల్సిందే. గోదావరి తీరాన చోటుచేసుకున్న ఈ అమానుష ఘటన, మనుషుల వేట దాహం మూగజీవాల ప్రాణాలను ఎంతలా బలితీసుకుంటుందో కళ్లకు కట్టిస్తోంది.'**

మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని బాదంపల్లి గోదావరి తీరం ఆదివారం ఉదయం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. వన్యప్రాణులను వేటాడేందుకు దుండగులు ఏర్పాటు చేసిన ప్రమాదకరమైన 'పంది గోలీల' (స్థానిక పేలుడు పదార్థాలు) వల్ల మూడు అమాయక గేదెలు తీవ్రంగా గాయపడి, నరక యాతన అనుభవించిన ఘటన స్థానికంగా కలకలం సృష్టించింది. గ్రామానికి చెందిన పశువుల కాపర్లు దుమల్ల కేశన్న, దుమల్ల నారాయణ, గొట్ల లింగన్న తమ గ్రామానికి చెందిన సుమారు 400 గేదెలను మేత కోసం గోదావరి నది తీర ప్రాంతానికి తీసుకెళ్లారు. అడవికి ఆనుకుని ఉన్న ఈ ప్రాంతం పశువులకు మంచి మేత లభించే చోటు కావడంతో ప్రతిరోజూ కాపర్లు పశువులను ఇక్కడికే తీసుకెళ్తుంటారు. అయితే, ఈ రోజు ఎప్పటిలాగే పశువులు మేత మేస్తుండగా, మల్లెపల్లి శంకరయ్య, గడిపెల్లి నర్సయ్య, సామల్ల రాజన్నలకు చెందిన మూడు గేదెలు పొదల్లో ఉన్న పంది గోలీలను గడ్డి అనుకుని నోట పెట్టుకోవడంతో ఒక్కసారిగా పేలుడు సంభవించింది. ఆ గోలీలు గేదెల నోట్లోనే పేలడంతో వాటి ముఖభాగం, దవడలు పూర్తిగా నుజ్జునుజ్జయ్యాయి. ఆ పేలుడు ధాటికి గేదెలు అక్కడికక్కడే కుప్పకూలిపోయి విలవిలలాడాయి. ఈ శబ్దం విన్న కాపర్లు ఒక్కసారిగా భయాందోళనకు గురై, పక్కనే ఉన్న పశువులను పట్టుకుని భయంతో పరుగులు తీశారు. రక్తమోడుతున్న గేదెల పరిస్థితి చూసి కాపర్లు తీవ్ర దిగ్భ్రాంతికి గురై, వెంటనే గ్రామస్తులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న స్థానిక ఎస్సై గుర్రం ఉదరు కిరణ్ వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. "వన్యప్రాణుల వేట కోసం అడవిలో ఇటువంటి ప్రాణాంతక ఉచ్చులు పెట్టడం చట్టరీత్యా నేరం. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటాం" అని ఎస్సై స్పష్టం చేశారు. ఇలాంటి ఘటనలు జరగడం ఇదే మొదటిసారి కాదని, గతంలో కూడా కొన్ని ప్రాంతాల్లో ఇటువంటి ప్రమాదాలు జరిగాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వేటగాళ్ల స్వార్థం కోసం పెట్టే ఈ పంది గోలీలు, అడవి జంతువులకే కాకుండా, అటువైపు వెళ్లే పశువులకు, అప్పుడప్పుడు పొరపాటున మనుషులకు కూడా ప్రాణసంకటంగా మారుతున్నాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. గోదావరి తీర ప్రాంతం పశువుల కాపర్లకు ప్రధాన జీవనోపాధి అని, ఇలాంటి మృత్యు వలలతో పశువుల ప్రాణాలకు ముప్పు పొంచి ఉందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా అటవీశాఖ, పోలీసులు సంయుక్తంగా అడవి పరిసర ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించాలని, చట్టవిరుద్ధంగా వేటగాళ్లు అమర్చే పేలుడు పరికరాలను తొలగించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఈ ఘటనతో బాదంపల్లి పరిసర ప్రాంతాల్లోని రైతులు, పశువుల కాపర్లు తమ పశువుల భద్రతపై ఆందోళన చెందుతున్నారు. పశువుల కాపర్లు మేతకు వెళ్లేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

# మహిళా రిజర్వేషన్ల అమలులో బీజేపీ డ్రామాలు ఆపాలి



- ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్
- మహిళా రిజర్వేషన్ బిల్లుకు కాంగ్రెస్ సంపూర్ణ మద్దతు
- చట్టాన్ని తక్షణమే అమలు చేయాలని డిమాండ్
- డెలిమిటేషన్ పేరుతో బిల్లును ఆలస్యం చేస్తున్న కేంద్రం
- ఇది దేశ సమాఖ్య స్వరూపాన్ని దెబ్బతీసే కుట్ర
- రాజకీయ లబ్ధి కోసమే అసత్య ప్రచారాలు
- కాంగ్రెస్‌పై బురదజల్లడం మానుకోవాలని హెచ్చరిక

**ఉట్నూర్, ఏప్రిల్ 19 (ప్రభాత సమాచారం)**

మహిళలపై చిత్త శుద్ధి ఉంటే వెంటనే కేవలం మహిళా రిజర్వేషన్ బిల్లును మాత్రమే ప్రవేశపెడితే కాంగ్రెస్ పార్టీ కట్టుబడి మద్దతి ఇస్తుందని, మహిళా రిజర్వేషన్ బిల్లుకు కాంగ్రెస్ పార్టీ ఎప్పటికి వ్యతిరేకం కాదని నిర్మల్ డీసీసీ అధ్యక్షుడు, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ స్పష్టం చేశారు. ఆదివారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పార్టీ నాయకులతో కలసి ఎమ్మెల్యే మాట్లాడారు. బీజేపీ ప్రభుత్వానికి మహిళలు అంటే గౌరవం ఉందానని ప్రశ్నించారు. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాయంలో దేశ ప్రధానిగా, రాష్ట్రపతిగా ఇతర హోదాలలో మహిళాలకు అవకాశాలు కల్పించిన పార్టీ కాంగ్రెస్ పార్టీయేనన్నారు. మహిళల హక్కులను స్వార్థ రాజకీయాల కోసం మహిళా రిజర్వేషన్ అంటు రాజకీయ డ్రామాలు అడుతుందని ఆరోపించారు. మహిళా రిజర్వేషన్ బిల్లుపై బీజేపీ చేస్తున్న తప్పుడు, దురుద్దేశపూరిత ప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తున్నమన్నారు. కాంగ్రెస్ పార్టీపై బురదజల్లే విధంగా బీజేపీ కావాలనే పచ్చి అబద్ధాలను ప్రచారం చేస్తోందని తీవ్రంగా మండిపడ్డారు. దేశ ప్రజలను తప్పుదోవ పట్టించే కుట్రలో భాగంగానే ఈ అసత్య ప్రచారం సాగుతోందని పేర్కొన్నారు. వాస్తవానికి కాంగ్రెస్ పార్టీ మద్దతుతో మహిళా రిజర్వేషన్ బిల్లు 2023లోనే పార్లమెంట్‌లో ఏకగ్రీవంగా ఆమోదం పొందిన విషయాన్ని గుర్తు చేశారు.

**దేశ సమాఖ్య స్వరూపాన్ని బలహీనపరిచేలా..**

అయినప్పటికీ మహిళా రిజర్వేషన్ల, నియోజకవర్గాల పునర్విభజన (డెలిమిటేషన్), పార్లమెంట్, శాసనసభ స్థానాల పెంపుతో ముడిపెట్టడం ద్వారా కేంద్ర ప్రభుత్వం కావాలనే ఆలస్యం చేస్తోందని విమర్శించారు. ప్రస్తుతం ఉన్న స్థానాల ఆధారంగానే మహిళా రిజర్వేషన్లను తక్షణమే అమలు చేయాలని కాంగ్రెస్ పార్టీ స్పష్టంగా డిమాండ్ చేస్తోందని పేర్కొన్నారు. డెలిమిటేషన్ పేరుతో చిన్న రాష్ట్రాల హక్కులను దెబ్బతీసేలా, దేశ సమాఖ్య స్వరూపాన్ని బలహీనపరిచేలా బీజేపీ కుట్రలు పన్నుతోందన్నారు. మహిళా రిజర్వేషన్ వంటి కీలక అంశాన్ని కూడా కేవలం రాజకీయ లాభాల కోసం వాడుకుంటూ, దేశవ్యాప్తంగా ప్రజలను మోసం చేయడానికి బీజేపీ తన చీకటి రాజకీయ ఎజెండాను అమలు చేస్తోందని, ఈ ప్రచారాన్ని ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జైనూర్ మార్కెట్ కమిటి వైస్ చైర్మెన్ జైవంత్ రావ్, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు ఆత్రం తిరుపతి, ఘన్‌పూర్ సర్పంచ్ ఆనంద్ రావ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, మెస్రం భాగ్యలక్ష్మి, చంద్రయ్య పాల్గొన్నారు.ర



## ఆర్టీసీ సమ్మెను విజయవంతం చేయాలి

**మంచిర్యాల, ఏప్రిల్ 19 (ప్రభాత సమాచారం)**

ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 22 నుంచి జరిగే సమ్మెను విజయవంతం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల దాసు పేర్కొన్నారు. ఆదివారం మంచిర్యాల ఆర్టీసీ బస్టాండ్ డిపో ముందు నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వంలో ఆర్టీసీని విలీనం చేయాలని, 2021, 2205 జీతభత్యాలను సవరించాలని, కండక్టర్, డ్రైవర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. అలాగే ఎలక్ట్రిక్ బస్సులు ప్రభుత్వమే కొని ఆర్టీసీకి ఇవ్వాలన్నారు. మహాలక్ష్మీపథకం కింద ప్ర భుత్వం ఇవ్వాల్సిన డబ్బులు రూ.400 కోట్లు ప్రతి నెల కోత విధిం చకుం డా ఇవ్వాలన్నారు. మహాలక్ష్మీ పథకంలో భాగంగా రద్దీకి అనుగుణంగా బస్సుల సంఖ్యను పెంచాలన్నారు.రిటైర్డు ఉద్యోగులకు రా వాల్సిన అన్ని బకాయిలను వెంటనే చెల్లించాలన్నారు. అద్దె బస్సులను, అందులో పనిచేస్తున్న సిబ్బందిని ఆర్టీసీలో విలీనం చేయాలన్నారు. సమ్మె లో ఆర్టీసీ కార్మికులు, ఉద్యోగులు పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్య దర్శి రామడుగు లక్ష్మణ్, ఏఐటీయూసీ జిల్లా నాయకులు కలీందర్‌ఆలీఖాన్, పౌలు పాల్గొన్నారు.

## నేడు కలెక్టరేట్‌లో 'ప్రజావాణి' రద్దు

### ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్, ఏప్రిల్ 19 (ప్రభాత సమాచారం):**



కలెక్టరేట్‌లో ప్రతి సోమవారం నిర్వహించే 'ప్రజావాణి' కార్యక్రమాన్ని ఈ నెల 20వ తేదీన రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ప్రస్తుతం సంక్షేమ వారోత్సవాలు కొనసాగుతున్నాయని, దీనికి సంబంధించి పలు అధి కారిక కార్యక్రమాల్లో జిల్లా యంత్రాంగం నిమగ్నమై ఉందని ఆయన వివరించారు. ఈ బిజీ షెడ్యూల్ కార ణంగా ఈ సోమవారం నిర్వహించాల్సిన ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు పేర్కొ న్నారు. తదుపరి సోమవారం ప్రజావాణి కార్యక్రమం యథావిధిగా కొనసాగుతుందని, జిల్లా ప్రజలు, అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ అసౌకర్యానికి సహకరించాలని ఈ సందర్భంగా కలెక్టర్ కోరారు.

## బీజేపీ తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టండి

**మందమర్రి, ఏప్రిల్ 19 (ప్రభాత సమాచారం)**



మహిళా రిజర్వేషన్ బిల్లుపై బీజేపీ తప్పుడు ఆరోపణలు చేస్తుందని కాంగ్రెస్ పార్టీ మహిళరిజర్వేషన్ స్పష్టమై న విదానంతో ఉందని ఆపార్టీ గమనిస్తే బాగుం టుం దని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పిన్నింటి రఘు నాధ్‌రెడ్డి, జిల్లా అధికారి ప్రతినిధి వొడ్నాల శ్రీనివాస్ పేర్కొన్నారు. పార్లమెంటులో మహిళా రిజర్వేషన్ బిల్లు వీగిపోవ డానికి కారణం కాంగ్రెస్, దాని మిక్షాలదే అని బీజేపీ పేర్కొనడం సిగ్గు చేటన్నారు. తమ పార్టీ మహిళ సం క్షేమం, రాజకీయ సాదికా రతకు ఎప్పటి నుంచో కృషి చేస్తుందని మహిళలు 33 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని 2008లోనే మహిళా బిల్లు ప్రవేశపెట్టిందన్నారు. రాజ్య సభలో మెజార్టీ పాసైందని లోక్ సభలో 2/3 మెజార్టీ లేక వీగి పోయిందన్నారు. మహిళా హక్కుల కోసం మొదటి నుంచి కృషి చేస్తుందని తమ పార్టీనే అని అన్నారు. మొదటి మహిళా ప్రధాని, మొదటి రాష్ట్రపతి, మొదటి మహిళ ముఖ్య, మొదటి మహిళా గవర్నర్, ఘనత కాంగ్రెస్‌దే అన్నారు. 2023లో బీజేపీ ప్రభుత్వం బిల్లును పార్లమెంటులో పాస్ చేసి దానిని ఎందుకు చట్టరూపంలో తీసుకురాలేదో ప్రజలకు చెప్పాలన్నారు. ఇటీవల బీజేపీ ప్రవేశ పెట్టిన మహిళా బిల్లులో వారి స్వలాభం తప్ప ప్రజా ప్ర యోజనాలు, మహిళా ప్రయోనాలు లేవని అన్నారు. దీనితో అంతేగాకుండా డిలిమిటేషన్ పేరిట రాష్ట్రాల ప్రా ధాన్యత తగ్గించే విధంగా ఉందన్నారు. ఇకనైన తప్పుడు ప్రచారాలు బీజేపీ మానుకుంటే మంచిదన్నారు. ఈ సమావేశంలో నాయకులు కౌన్సిలర్లు ప్రభాకర్, గుర్రం శ్రీనివాస్, మం తెన రంజిత్, రవి, రాంసాయిలు రాములు తదితరులు పాల్గొన్నారు.

## చెరువులో పడి వ్యక్తి మృతి

**ముథోల్, ఏప్రిల్ 19 (ప్రభాత సమాచారం)**

మద్యం మత్తులో ప్రమాదవశాత్తు చెరువులో పడి బీహార్ రాష్ట్రానికి చెందిన జేసీబీ ఆపరేటర్ మృతి చెందిన సంఘటన లోకేశ్వరం మండలంలో జరిగింది. ఎస్ ఐ అశోక్ తెలిపిన వివరాల ప్రకారం.. నిజామాబాద్ జిల్లా మల్కాపూర్ గ్రామానికి చెందిన గంగాధర్ అనే వ్యక్తి వద్ద చోటు కుమార్ సహాని (28) జేసీబీ ఆపరేటర్‌గా పనిచేస్తున్నాడు. లోకేశ్వరం మండలంలోని గోదావరి నది తీరంలో జేసీబీపై పనిచేయడానికి వచ్చిన ఆయన 17న అతిగా మద్యం సేవించి.. గోదావరి నది వైపు వెళ్తుండగా గమనించిన గ్రామస్తులు ఆయనను మందలించినట్లు తెలిపారు. కాగా ఆ రోజు నుండి ఆచూకీ లభించకపోగా ఆదివారం పంచగుడి సమీపంలోని ఈదుల్ల చెరువులో ఆయన మృతదేహాన్ని గ్రామస్థులు గుర్తించారు.